దురాజ్‌పల్లి అర్బన్ పార్కును కలెక్టర్ సందర్శన

చివ్వెంల, సెప్టెంబర్ 25 : అటవీ శాఖ ఆధ్వర్యంలో మండలంలోని దురాజ్ పల్లిలోని అర్బన్ పార్కును బుధవారం జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ సందర్శించారు. పార్కులో పెంచుతున్న మొక్కల గురించి డీఎఫ్ఓ సతీశ్ కుమార్‌ను అడిగి తెలుసుకున్నారు. కార్తిక మాసంలో వన దర్శిని కార్యక్రమంలో భాగంగా పిల్లలకు పార్కు సందర్శనతో పాటు మొక్కల పెంపకంపై అవగాహన కల్పించాలని అధికారులకు సూచించారు. మొక్కల పెంపకంపై సంతృప్తి వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఆర్డీఓ వేణుమాధవ్, ఏంఆర్వో వెంకన్న, ఎఫ్ఆర్ఓ కిరణ్‌కుమార్, ఎఫ్ హెచ్ఓలు మంజుల, వెంకటేశ్వర్లు, సైదా, సైదులు, రమేశ్ పాల్గొన్నారు.

జిల్లా వ్యాప్తంగా ఎంఈఓల నియామకం

సూర్యాపేట అర్బన్, సెప్టెంబర్ 25 : జిల్లా వ్యాప్తంగా ఎంఈఓలను నియమిస్తూ రాష్ట్ర విద్యాశాఖ మంగళవారం రాత్రి ఉత్తర్వులు జారీ చేసింది. జిల్లాలో నోడల్ అధికారులుగా పని చేస్తున్న హెచ్ఎంలకు అదనంగా పూర్తి బాధ్యతలు అప్పగించారు. ప్రస్తుతం జిల్లాలో ఉన్న 10 మంది మండల విద్యాశాఖ అధికారులకు తోడు అదనంగా మరో 13 మంది సీనియర్ హెచ్ఎంలకు బాధ్యతలను అప్పగించారు. పదోన్నతులు లేని కారణంగా విద్యా వ్యవస్థలో ఉన్న ఖాళీలను పూర్తి చేసేందుకు ప్రభుత్వం ఎఫ్ఏసీ ఇస్తూ ఇన్‌చార్జీలుగా నియమించింది.

అనంతగిరి – టి.శ్రీనివాస్‌రావు
ఆత్మకూరు(ఎస్)–పి.ధారాసింగ్
చిలుకూరు –ఎం.గురవయ్య
చింతలపాలెం – ఎన్.శ్రీనివాస్
చివ్వెంల –జి.కళారాణి
గరిడేపల్లి–పి.ఛత్రూనాయక్
హుజూర్‌నగర్ – బి.సైదానాయక్
జాజిరెడ్డిగూడెం – బి.బాలూనాయక్
కోదాడ–ఎండీ సలీమ్ షరీఫ్
మద్దిరాల – టి.వెంకటనారాయణ
మఠంపల్లి –వెంకటాచారి
మేళ్లచెర్వు – కె.వెంకట్‌రెడ్డి
మోతె –గోపాల్ రావు
మునగాల–పి. వెంకటేశ్వర్లు
నడిగూడెం–బి.ఉపేందర్ రావు
నాగారం – వి.ప్రభాకర్
నేరేడుచర్ల –పి.సత్యనారాయణ రెడ్డి
నూతనకల్ –బి.రాములు నాయక్
పాలకవీడు –ఈ.కాటయ్య
పెన్‌పహాడ్ –ఎన్.రవి
సూర్యాపేట –ఎస్ .శ్రీనివాస్ గౌడ్
తిరుమలగిరి –ఐ.శాంతయ్య
తుంగతుర్తి –బి.లింగయ్య

సరైన ఆధారాలతోనే దోషులకు శిక్ష : ఏఎస్పీ

పోలీస్ డ్యూటీ మీట్‌లో మాట్లాడుతున్న ఏఎస్పీ నాగేశ్వర్‌రావు

బొడ్రాయిబజార్, సెప్టెంబర్ 25 : కోర్టులో కేసులు నెగ్గి నేరస్తులకు శిక్ష పడాలంటే సరైన ఆధారాలు, నేర దర్యాప్తు కీలకమని ఏఎస్పీ నాగేశ్వర్ రావు అన్నారు. జిల్లా పోలీస్ కార్యాలయంలో బుధవారం పోలీస్ డ్యూటీ మీట్ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. సాంకేతికత పరిజ్ఞానం, కేసుల దర్యాప్తులో మెళకువలు నేర్చుకునేందుకు పోలీస్ డ్యూటీ మీట్ దోహదపడుతుందన్నారు. జిల్లా స్థాయిలో ఉత్తమ ప్రతిభ చూపిన వారిని పోలీస్ జోనల్ స్థాయిలో జరుగనున్న డ్యూటీ మీట్‌కు పంపడం జరుగుతుందన్నారు. పోలీసులు వారి నైపుణ్యాలు, ప్రతిభను ప్రదర్శించేందుకు ఈ డ్యూటీ మీట్ చక్కని అవకాశమన్నారు. జాతీయ స్థాయిలో జరిగే మీట్ విజేతలకు మంచి గుర్తింపు ఉంటుందని రివార్డులు, ఇంక్రిమెంట్లు ఉంటాయన్నారు. అనంతరం ఆర్మ్డ్ పోలీస్ హెడ్ క్వార్టర్‌లో ఏఆర్ ఏఎస్పీ జనార్దన్‌రెడ్డి, డాగ్, బాంబ్ స్క్వాడ్ సిబ్బందికి పోటీలు నిర్వహించగా 50మంది పోలీస్ అధికారులు పాల్గొన్నారు. కంప్యూటర్, ఫోరెన్సిక్ సైన్స్, ఫింగర్ ప్రింట్స్, హ్యాండ్లింగ్ లిఫ్టింగ్, ప్యాకింగ్ విభాగంలో, బాంబ్ డిస్పోజల్ స్క్వాడ్, జాగిల విభాగంలో ట్రాకింగ్, ఎక్స్‌ప్లోజివ్, వీడియో అనాలసిస్ విభాగాల్లో పోటీలు నిర్వహించారు. కార్యక్రమంలో డీసీఆర్‌బీ డీఎస్పీ మట్టయ్య, ఎస్‌బీ ఇన్‌స్పెక్టర్ వీర రాఘవులు, డీసీఆర్‌బీ ఇన్‌స్పెక్టర్ రాజేశ్, ఆర్ఐ నారాయణరాజు, ఆర్ఐ నరసింహ, అధికారులు పాల్గొన్నారు.

ఎల్ ఓసీ అందజేత

ఎల్ఓసీ అందిస్తున్న ఎమ్మెల్యే సామేల్

అర్వపల్లి, సెప్టెంబర్ 25 : మండల పరిధిలోని బొల్లంపల్లి గ్రామానికి చెందిన గద్దగూటి సాయన్న అనారోగ్యానికి గురికావడంతో సర్జరీకి సంబంధించి రూ.2.5లక్షల ఎల్ఓసీని బుధవారం ఎమ్మెల్యే మందుల సామేల్ హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో బాధితుడి కుమారుడు మధుకర్‌కు అందించారు. సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పార్టీలకతీతంగా ప్రజాపాలన ఉంటుందన్నారు.

ఉచిత వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి

- మున్సిపల్ చైర్‌పర్సన్ ప్రమీల

పారిశుధ్య సిబ్బందికి వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న డాక్టర్

కోదాడ, సెప్టెంబర్ 25 : ఉచిత వైద్య శిబిరాన్ని మున్సిపల్ కార్మికులు సద్వినియోగం చేసుకోవాలని మున్సిపల్ చైర్‌పర్సన్ సామినేని ప్రమీల అన్నారు. పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో బుధవారం పారిశుధ్య కార్మికులకు వైద్య శిబిరాన్ని ఆమె ప్రారంభించి మాట్లాడారు. కార్యక్రమంలో కమిషనర్ రమాదేవి, వైద్యులు విజయ్‌కుమార్, జ్యోత్స్న, యాదగిరి, సిబ్బంది పాల్గొన్నారు.

మెరుగైన వైద్య సేవలందించాలి : మున్సిపల్ చైర్మన్

బస్తీ దవాఖానలో సిబ్బందితో మాట్లాడుతున్న మున్సిపల్ చైర్మన్ ప్రకాశ్

నేరేడుచర్ల, సెప్టెంబర్ 25 : బస్తీ దవఖానకు వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలందించాలని మున్సిపల్ చైర్మన్ బచ్చలకూరి ప్రకాశ్ అన్నారు. మున్సిపాలిటీలోని బస్తీ దవఖానలను బుధవారం ఆయన తనిఖీ చేసి మాట్లాడారు. దవాఖానలో సిబ్బంది కొరత గురించి చైర్మన్ దృష్టికి రాగా వెంటనే డీఎంహెచ్ఓ కోటాచలంతో ఫోన్‌లో మాట్లాడారు. సమస్యను త్వరలో పరిష్కరిస్తానని డీఎంహెచ్ఓ హామీ ఇచ్చినట్లు పేర్కొన్నారు. ఆయన వెంట మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ అలక సరిత, కొణతం చిన్నవెంకట్‌రెడ్డి, కౌన్సిలర్ కొదమగుండ్ల సరిత ఉన్నారు.

సూర్యదేవాలయం సందర్శన

అర్వపల్లి, సెప్టెంబర్ 25 : మండల పరిధిలోని తిమ్మాపురం అఖండ జ్యోతి సూర్య నారాయణ క్షేత్రంలో బుధవారం ప్రముఖ ప్రవర్చనకర్త వేదాంత రామకృష్ణాచార్యులు స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు. క్షేత్ర వ్యవస్థాపకుడు జనార్దన స్వామి క్షేత్ర విశిష్టతను వివరించారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
NAMASTHE TELANGANA CLASSIFIEDS

ఇల్లు అమ్మబడును

సూర్యాపేట 60Ft రోడ్డులో BN విగ్రహం దగ్గర, 1100 గజాల తూర్పు, ఉత్తర, దక్షిణం రోడ్డు గల ఇల్లు అమ్మబడును, వివరాలకు సంప్ర॥ సెల్:9490637036.

NLG-

పోయినవి

నేను అనగా హీరేకార్ శివకుమార్, S/o.హీరేకార్ రాజ్‌కుమార్, R/o. భువనగిరి టౌన్, నాకు సంబంధించిన Pass Port No.N9831359 గలది హైదరాబాద్ నుండి గుట్ట బస్సులో 17-09-2024న బస్సులో వెళ్తుండగా పోయినవి. ఎవరైన సమాచారం తెలిస్తే కింద నెంబరుకు కాల్ చేయగలరు. 9030974900.

NLG-

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

ఫోన్ 4 లైన్ల క్లాసిఫైడ్‌కు 200/- ప్రతి అదనపు లైన్‌కు 50/-
Note: 3+1 Scheme Available Minimum 4 Lines, Extra Line - Extra Amount
నమస్తే తెలంగాణ

ఒక కుటుంబం ఓట్లన్నీ ఒకే దగ్గర ఉండాలి

- జడ్పీ సీఈఓ అప్పారావు

మోతె : స్వచ్ఛతా హీ సేవ కార్యక్రమంలో భాగంగా పంచాయతీ కార్మికులను సన్మానిస్తున్న జడ్పీ సీఈఓ అప్పారావు

నేరేడుచర్ల : ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థుల మానవహారం

మోతె, సెప్టెంబర్ 25 : కుటుంబ సభ్యుల ఓట్లన్నీ ఒకే వార్డులో ఉండేలా చూడాలని జడ్పీ సీఈఓ అప్పారావు అన్నారు. మండల పరిధిలోని మామిళ్లగూడెం గ్రామంలో బుధవారం ఏర్పాటు చేసిన స్వచ్ఛతా హీ సేవ కార్యక్రమంలో భాగంగా ఆయా గ్రామాల గ్రామ పంచాయతీ కార్మికులకు ఉచిత వైద్య శిబిరాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. ఓటర్ జాబితాను పకడ్బందీగా నిర్వహించాలని గ్రామపంచాయతీ కార్యదర్శులను సూచించారు. అనంతరం కార్మికులను సన్మానించారు. అనంతరం మండల కేంద్రంలో ఎంపీడీఓ ఆఫీసులో రికార్డులను తనిఖీ చేశారు. కార్యక్రమంలో డీపీఓ నారాయణ రెడ్డి, మండల ప్రత్యేకాధికారి సీతారాం నాయక్, ఎంపీడీఓ ఆంజనేయులు, సూపరింటెండెంట్ విజయలక్ష్మి, పంచాయతీ కార్యదర్శులు, సిబ్బంది పాల్గొన్నారు.

- నేరేడుచర్ల : స్వచ్ఛతా హీ సేవ కార్యక్రమంలో భాగంగా మండలంలోని దిర్శించర్ల, పెంచికల్‌దిన్న గ్రామ పంచాయతీలో పనిచేస్తున్న సిబ్బందికి బుధవారం వైద్య పరీక్షలు నిర్వహించారు. కార్యక్రమంలో పెంచికల్‌దిన్న పీహెచ్‌సీ డాక్టర్ సౌమ్యశ్రీ, ఎంపీడీఓ సోమ సుందర్ రెడ్డి, ఎంపీఓ హరిసింగ్, పంచాయతీ కార్యదర్శులు వైద్యసిబ్బంది, ఆశ కార్యకర్తలు, పంచాయతీ సిబ్బంది ఉన్నారు. పట్టణ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులతో బుధవారం మానవహారం చేయించి స్వచ్ఛ ప్రతీజ్ఞ చేయించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ వెంకటరమణ, అధ్యాపకులు, మున్సిపల్ కార్యాలయ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.
- చింతలపాలెం : మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ కార్యాలయంలోని పారిశుధ్య కార్మికులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. కార్యక్రమంలో సీఈఓ అప్పారావు, జిల్లా పంచాయతీ అధికారి నారాయణరెడ్డి, ఎంపీడీఓ భూపాల్‌రెడ్డి, పంచాయతీ కార్యదర్శి నాగులు మీరా, ఏఎన్ ఎంలు, అంగన్‌వాడీలు, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

పరిసరాల పరిశుభ్రత పాటించాలి : మున్సిపల్ కమిషనర్

- హుజూర్‌నగర్ : పట్టణ ప్రజలు పరిసరాల పరిశుభ్రతను విధిగా పాటించాలని మున్సిపల్ కమిషనర్ యాకూబ్ పాష అన్నారు. స్వచ్ఛతా హీ సేవ కార్యక్రమంలో భాగంగా పట్టణంలో 25వ వార్డులో ఖాళీ ప్రదేశాల్లో పిచ్చిచెట్లు, చెత్తను శుభ్రం చేయించారు. పట్టణంలో జయవాణి మిద్దె తోట, ఎల్లావుల విద్య చేసిన వేస్ట్ టూ ఆర్ట్ వస్తువులను పరిశీలించి వారిని సన్మానించారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ కోతి సంపత్‌రెడ్డి, శానిటరీ ఇన్స్‌పెక్టర్ అశోక్, ఆర్పీలు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.
- తిరుమలగిరి : మున్సిపాలిటీలోని కృష్ణవేణి పాఠశాలలో మున్సిపల్ కమిషనర్ బుచ్చిబాబు ఆధ్వర్యంలో స్వచ్ఛతా హీ సేవ కార్యక్రమంలో భాగంగా ర్యాలీ నిర్వహించి విద్యార్థులకు అవగాహన కల్పించారు.

సాగర్ నీటి విడుదల

నడిగూడెం, సెప్టెంబర్ 25 : కాగితరామచంద్రాపురం 132 కిలోమీటర్ల వద్ద నాగార్జునసాగర్ ఎడమ కాల్వ కట్ట గండి పూడ్చే పేత పనులు మంగళవారం పూర్తి కావడంతో మంత్రి ఉత్తమ్ ఆదేశాల మేరకు ఎన్నెస్పీ సీఈ రమేశ్‌బాబు బుధవారం రాత్రి సాగునీటిని విడుదల చేశారు. పాలవరం మేజర్ 128.24 కిలోమీటర్ వద్ద తాత్కలికంగా నిర్మించిన క్రాస్ బండ్‌ను తొలగించి పాలేరు రిజర్వాయర్‌కు సుమారు 500 క్యూసెక్కుల నీటి ప్రవాహాన్ని వదిలారు. కార్యక్రమంలో ఈఈ శివధర్మతేజ, డీఈ రఘు, ఏఈ సత్యనారాయణ పాల్గొన్నారు.

ఎల్ ఆర్ఎస్ డాక్యుమెంట్స్‌తో సంప్రదించాలి

బొడ్రాయిబజార్, సెప్టెంబర్ 25 : లే అవుట్ రెగ్యూలరైజేషన్ స్కీమ్‌కు సంబంధించి గతంలో రూ.1000 చెల్లించిన లబ్ధిదారులు తమ స్థలానికి సంబంధించిన డాక్యుమెంట్స్‌తో మున్సిపల్ కార్యాలయంలోని టౌన్ ప్లానింగ్ విభాగంలో సంప్రదించాలని మున్సిపల్ కమిషనర్ బి.శ్రీనివాస్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన హెల్ప్ డెస్క్‌లో స్థలానికి సంబంధించిన రిజిస్ట్రేషన్ డాక్యూమెంట్స్, 1000 రూపాయల రశీదు, లింక్ డాక్యూమెంట్స్ తీసుకొచ్చి మీ ప్లాట్‌ను ఎల్ఆర్ఎస్ లాగిన్‌లో జియో ట్యాగింగ్ చేయించి వచ్చే మేసేజ్‌ల ద్వారా ఫీజు చెల్లించి ఎల్ఆర్ఎస్ ప్రొసిడింగ్ పొందాలని సూచించారు. లబ్ధిదారులు అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ప్లాటును క్రమబద్ధీకరించుకోవాలని కోరారు.

ఎస్వీ డిగ్రీ కళాశాలలో 27 వరకు స్పాట్ అడ్మిషన్లు

సూర్యాపేట అర్బన్, సెప్టెంబర్ 25 : జిల్లా కేంద్రంలోని ఎస్వీ డిగ్రీ కళాశాలలో ఈ నెల 27 వరకు స్పాట్ అడ్మిషన్లు కల్పించనున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ వి.వెంకటేశులు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. విద్యార్థులు ఒరిజినల్ సర్టిఫికెట్స్‌తో కళాశాలలో సంప్రదించాలని సూచించారు. వివరాలకు 94401 94900, 94913 27650 నంబర్లను సంప్రదించాలని కోరారు.

బీసీ కులగణన చేపట్టాలి : శంకర్ యాదవ్

నూతనకల్, సెప్టెంబర్ 25 : బీసీ కులగణన చేపట్టాలని ఆ సంఘం రాష్ట్ర నాయకుడు కాస శంకర్‌యాదవ్ డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో బుధవారం ఆయన బీసీ సంక్షేమ సంఘం ముఖ్యకార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని హామీ ఇచ్చిన సీఎం రేవంత్.. నేటికీ ఆ విషయం మాట్లాడడం లేదన్నారు. సమావేశంలో సంఘం నాయకులు ఏడుకొండలు, రాఘవేంద్ర, రాజేశ్, లింగస్వామి, జానకిరాములు, హనుమంతు ఉన్నారు.

విద్యుత్ షాక్‌తో వ్యక్తి మృతి

కోదాడ రూరల్, సెప్టెంబర్ 25 : పట్టణ పరిధిలోని అనంతగిరి రోడ్డు పెద్ద చెరువులో కరెంట్ తీగలతో చేపలు పడుతుండగా షాక్ కొట్టి బుధవారం ఓ వ్యక్తి మృతి చెందాడు. పట్టణ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. అనంతగిరి రోడ్డులో నివాసముంటున్న గుడిమళ్ల సతీశ్(32) భార్య, బావమరిది, మరి కొందరితో కలసి కోదాడ పెద్ద చెరువు వద్ద కరెంటు వైరుతో చేపలు పట్టేందుకు వెళ్లారు. చెరువు పక్కన ఉన్న విద్యుత్ స్తంభానికి వైర్ అమర్చి చెరువులో చేపలు పట్టే క్రమంలో ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్‌కు గురయ్యాడు. వెంటనే భార్య, బావమరిది గమనించి చికిత్స నిమిత్తం ప్రైవేట్ దవాఖానకు తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందాడు. భార్య అరుణ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్నట్లు ఏఎస్ఐ కే.పి. చారి తెలిపారు.

ఫుడ్ సేఫ్టీ నిబంధనలను పాటించాలి

- తెలంగాణ జోనల్ ఫుడ్ కంట్రోలర్ జ్యోతిర్మయి

డీ మార్ట్‌లో లూజ్ టీ పొడి శాంపిల్స్ సేకరిస్తున్న అధికారులు

బొడ్రాయిబజార్, సెప్టెంబర్ 25 : వ్యాపారులు ఫుడ్ సేఫ్టీ నిబంధనలను పాటించాలని తెలంగాణ జోనల్ ఫుడ్ కంట్రోలర్ జ్యోతిర్మయి అన్నారు. పట్టణంలో స్థానిక కిరాణ ఫ్యాన్సీ మార్చంట్ అసోసియేషన్ భవనంలో బుధవారం పట్టణంలోని ట్రేడర్స్, దుకాణాల వ్యాపారులకు ఫుడ్ లైసెన్స్ రిజిస్ట్రేషన్, నిబంధనలపై ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో ఆమె హాజరై మాట్లాడారు. ఆహార పదార్థాలు విక్రయించే వ్యాపారులు ఫుడ్ లైసెన్స్ కలిగి ఉండాలన్నారు. వస్తువులపై బ్యాచ్ నంబర్, ఎక్స్‌పైరీ, మ్యానుఫ్యాక్చరింగ్ తేదీలు కచ్చితంగా ఉండాలని సూచించారు. లూజ్ ఆయిల్, టీపొడి విక్రయాలు జరుపకూడదని, నిషేధిత వస్తువులపై అవగాహన పెంచుకొని విక్రయాలకు దూరంగా ఉండాలని ఆదేశించారు. నకిలీ ఫుడ్ సేఫ్టీ అధికారులు వస్తే 9502202322, 91211 63567 నంబర్లకు సమాచారం అందించాలని సూచించారు. కార్యక్రమంలో ఫుడ్ సేఫ్టీ అధికారి ఆర్.కిరణ్‌కుమార్, వెంపటి రమేశ్, వెన్న రాంచంద్రారెడ్డి, నర్సింహారావు, విశ్వనాథం ఉన్నారు.

డీ –మార్ట్‌లో 20కేజీల లూజ్ టీ పొడి సీజ్ : జిల్లా కేంద్రంలోని డీ మార్ట్‌ను సందర్శించిన తెలంగాణ జోనల్ ఫుడ్ కంట్రోలర్ జ్యోతిర్మయి, కత్తీ ఉన్నట్లు అనుమానించి 20కేజీల లూజ్ టీ పొడిని సీజ్ చేశారు. అనంతరం శాంపిల్స్‌ను ల్యాబ్‌కు పంపించారు. ప్రయోగశాల నివేదిక ఆధారంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. నాణ్యతలేని, శుభ్రత పాటించని దుకాణదారులకు ఫుడ్ సేఫ్టీ అండ్ స్టాండర్డ్స్ చట్టం ప్రకారం షెడ్యూల్ –4 కింద కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

పర్యాటక కేంద్రాల సందర్శనకు విద్యార్థులు

- బస్సులను ప్రారంభించిన డీఈఓ, డీఐఈఓ

పర్యాటనకు వెళ్లే బస్సులను ప్రారంభిస్తున్న జిల్లా ఇంటర్మీడియట్, విద్యాశాఖ అధికారులు

సూర్యాపేట అర్బన్, సెప్టెంబర్ 25 : ఈనెల 27న ప్రపంచ పర్యాటక దినోత్సవం సందర్భంగా కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లాలోని పర్యాటక కేంద్రాల సందర్శనకు వెళ్తున్న విద్యార్థుల బస్సును డీఐఈఓ భానునాయక్, డీఈఓ అశోక్ బుధవారం జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ టూరిజం వీక్‌లో భాగంగా ఈనెల 25, 26, 27 తేదీల్లో జిల్లాలోని చింతలపాలెంలోని పులిచింతల, పిల్లలమర్రి, దురాజ్‌పల్లిలోని లింగమంతుల స్వామి, నాగారంలోని ఫణిగిరి, బుద్ధ మ్యూజియం, మూసీనది, ఉండ్రుగొండ, జాన్‌పహాడ్, బూరుగడ్డలో గల అనంత పద్మనాభస్వామి, అర్వపల్లి లక్ష్మీనరసింహస్వామి పర్యాటక ప్రాంతాలను విద్యార్థులు సందర్శించి చరిత్ర గురించి తెలుసుకోనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా పర్యటనలో భాగంగా ఉండ్రుగొండ వెళ్లిన విద్యార్థులు కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్‌ను కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ యాదయ్య, అధ్యాపకులు కృష్ణ, శ్రీనివాస్, ప్రవీణ్ కుమార్, అధికారుల పాల్గొన్నారు.

వ్యాసరచన, చిత్రలేఖనం పోటీలు

తుంగతుర్తి : ప్రపంచ పర్యాటక దినోత్సవ వేడుకల్లో భాగంగా మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు బుధవారం మండల స్థాయి వ్యాసరచన, చిత్రలేఖనం పోటీలు నిర్వహించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ రాజా రామ్మోహన్‌రావు, కన్వీనర్ నాగేశ్వర్‌రావు, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు పుల్లయ్య, గణేశ్, అధ్యాపకులు, సిబ్బంది పాల్గొన్నారు.

ఓటర్ జాబితాను ప్రక్షాళన చేయాలి : బీఆర్ఎస్

తాసీల్దార్‌కు వినతిపత్రం అందిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

చింతలపాలెం, సెప్టెంబర్ 21 : ఓటర్ జాబితాను ప్రక్షాళన చేయాలని బీఆర్ఎస్ మాజీ మండలాధ్యక్షుడు మోర్తాల వెంకట్ రెడ్డి అన్నారు. మండల కేంద్రంలో బుధవారం తాసీల్దార్ సురేందర్‌రెడ్డికి వినతిపత్రం అందించి మాట్లాడారు. ఓటర్ జాబితా మొత్తం తప్పుల తడకగా ఉందని విమర్శించారు. నాయకులు మైబెల్లి, సుందర మౌళేశ్వర్‌రెడ్డి, పుల్లయ్య ఉన్నారు.

విద్యా వ్యవస్థ సమాలోచన సదస్సును జయప్రదం చేయాలి : వెంకటస్వామి

సదస్సు పోస్టర్ ఆవిష్కరిస్తున్న అధ్యాపకులు

సూర్యాపేట అర్బన్, సెప్టెంబర్ 25 : ఈ నెల 29న జరిగే రాష్ట్ర విద్యా వ్యవస్థ సమాలోచన సదస్సును జయప్రదం చేయాలని తెలంగాణ లెక్చరర్స్ ఫోరం చైర్మన్ కత్తి వెంకటస్వామి అన్నారు. జిల్లా కేంద్రంలోని సాయి త్రివేణి డిగ్రీ కళాశాలలో సదస్సుకు సంబంధించిన పోస్టర్‌ను బుధవారం ఆయన ఆవిష్కరించి మాట్లాడారు. కార్యక్రమంలో గ్రాడ్యుయేట్ అసోషియేషన్ రాష్ట్ర సెక్రటరీ పెసర జనార్దన్‌రెడ్డి, కార్యదర్శి గంజికుంట్ల గోపినాథ్, ఎల్.నాగేశ్వర్‌రావు, రమేశ్‌గౌడ్, బయ్య ఉపేందర్, అనిల్ కుమార్, నర్సయ్య, వెంకట్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, మల్సూర్, మల్లారెడ్డి, లింగయ్య, సంతోషి పాల్గొన్నారు.

బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌ను కలిసిన గుజ్జ యుగంధర్‌రావు

తుంగతుర్తి, సెప్టెంబర్ 25 : తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌ను ఎర్రవెల్లిలోని ఫామ్ హౌస్‌లో పార్టీ రాష్ట్ర నాయకుడు గుజ్జ యుగంధర్‌రావు పుట్టినరోజు సందర్భంగా బుధవారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పుష్పగుచ్ఛం అందించి ఆశీర్వాదం తీసుకున్నారు. కేసీఆర్ యుగంధర్‌రావుకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపి ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని దీవించారు.

మొక్కలు నాటింపు

మొక్కలు నాటుతున్న బీఆర్ఎస్ నాయకులు

తుంగతుర్తి : బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు గుజ్జ యుగంధర్‌రావు జన్మదినం సందర్భంగా పార్టీ నాయకులు మండల కేంద్రంలో బుధవారం కేక్ కట్ చేసి మొక్కలు నాటారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు తాటికొండ సీతయ్య, జిల్లా నాయకులు గుండగాని రాములుగౌడ్, తునికి సాయిలుగౌడ్, కడారి దాసు, మట్టపల్లి వెంకట్, కొండగడుపుల నాగయ్య, గోపగాని శ్రీను, ఉప్పుల నాగమల్లు, పోడేటి లతీఫ్, ఎగూరి కిరణ్, రవి పాల్గొన్నారు.

అధికారుల నిర్లక్ష్యంతో ప్రజలకు ఇబ్బందులు

- మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్

గణపవరం బ్రిడ్జి నిర్మాణ పనులను పరిశీలిస్తున్న మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్

మునగాల, సెప్టెంబర్ 25 : మండల పరిధిలోని గణపవరం శివారులో బ్రిడ్జి నిర్మాణంతో పాటు డైవర్షన్ రోడ్డు నిర్మించక పోవడంతో మూడు మండలాలకు చెందిన ప్రజల రాకపోకలకు ఇబ్బందులు పడుతున్నారని మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ అన్నారు. బ్రిడ్జి నిర్మాణ పనులను బుధవారం ఆయన పరిశీలించి అనంతరం మాట్లాడారు. నిర్మాణం విషయంలో కాంట్రాక్టర్ ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నాడని, అధికారుల పర్యవేక్షణ లోపించడంతో పనుల్లో నాణ్యత కొరవడిందని విమర్శించారు. ఈ బ్రిడ్జి మూడు మండలాలు, 20 గ్రామాలకు ప్రధాన రహదారి కావడంతో భవిష్యత్‌లో ఇబ్బందులు తలెత్తకుండా నాణ్యత పాటించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు తొగరు రమేశ్, సుంకర అజయ్‌కుమార్, తాడువాయి సొసైటీ చైర్మన్ తొగరు సీతారాములు, పార్టీ మండల అధికార ప్రతినిధి ఎల్పీ రామయ్య, ఉపాధ్యక్షుడు నాగిరెడ్డి, గౌని శ్రీను, శ్రీనివాస్‌రెడ్డి, నరేశ్ పాల్గొన్నారు.

అర్హత లేకున్నా వైద్యం చేస్తే కఠిన చర్యలు : డీఎంహెచ్ఓ

అర్వపల్లిలో క్లినిక్‌ను తనిఖీ చేస్తున్న డీఎంహెచ్ఓ కోటాచలం

అర్వపల్లి, సెప్టెంబర్ 25 : అనుమతులు, అర్హత లేకుండా గ్రామాల్లో క్లినిక్ నిర్వహిస్తే కఠిన చర్యలుంటాయని డీఎంహెచ్ఓ కోటాచలం అన్నారు. మండల కేంద్రంలో కొంత కాలంగా అనుమతి లేని బోర్డుతో ఆస్పత్రి నిర్వహిస్తూ అర్హతకు మించి వైద్యం చేస్తుండగా క్లినిక్ ఎస్టాబ్లిష్‌మెంట్ టీమ్‌తో కలిసి బుధవారం ఆయన సందర్శించారు. ముగ్గురు పురుషులు, తొమ్మిదేండ్ల బాలుడికి గ్లూకోజ్